బతుకమ్మ వేడుకల్లో మహిళల సందడి



దశ,అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్‌లో వార్డు సభ్యుడు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ వేడుకల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో వేడుకల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యంతో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

తార్నాకలో దుర్గామాత మండపం వద్ద ఘనంగా అన్నదానం

యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం



దశ ఓయూ: తార్నాక చింతల్‌బస్తీలోని దుర్గామాత మండపం వద్ద యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మురుగని రవికుమార్ సహకారంతో ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రవికుమార్‌ను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో యంగ్‌స్టార్ యూత్ సభ్యులు టి. హరిబాబు, సీహెచ్. మనోహర్, సిహెచ్.భాస్కర్ వేణుగోపాల్ రెడ్డి. ఎం. రాజు, టి. శాంతి, టి. లక్ష్మీనారాయణ, కర్ణ, వరుణ్, దేవా, నరేష్, యగ్నేష్, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దసరా సందర్భంగా ట్రస్ట్ కార్స్ బంపర్ ఆఫర్

రూ.15 వేల వరకు ప్రయోజనం.. ఎల్రక్టిక్ బైక్ గెలుచుకునే అవకాశం



దశ ఓయూ: దసరా పండుగను పురస్కరించుకుని నాచారంలోని ట్రస్ట్ కార్స్ సంస్థ వినియోగదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. దసరా రోజున కారు కొనుగోలు చేసే కస్టమర్లకు రూ.15 వేల వరకు ప్రయోజనాలు కల్పించడంతోపాటు, లక్కీ డ్రా ద్వారా ఎలక్ట్రిక్ బైక్ గెలుచుకునే అవకాశాన్ని అందిస్తున్నట్లు సంస్థ యజమాని రోషన్ భాయ్ తెలిపారు. పండుగ సందర్భంగా కారు కొనుగోలు చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

పాలపిట్టల రక్షణ అందరి బాధ్యత

దశ, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం జన్నారం అటవీ డివిజన్ కార్యాలయంలో అటవీ డివిజన్ అధికారి రాంమోహన్ ఇతర అధికారులతో కలిసి అవగాహన పోస్టర్ను విడుదల చేశారు. పాలపిట్టల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించి, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా రాంమోహన్ మాట్లాడుతూ.. పాలపిట్ట తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర పక్షిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. పాలపిట్టలను పట్టుకోవడం, బంధించడం లేదా ప్రదర్శనకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

కుంట్లూర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

- *మల్‌రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో ఘనంగా పూల పండుగ.. విజేతలకు నగదు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి*





దశ, పెద్ద అంబర్‌పేట్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు పెద్దఅంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని కుంట్లూర్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. మల్‌రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలకు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలు, మహిళల కోలాహలంతో పాఠశాల ప్రాంగణం పూలవనాన్ని తలపించింది.

మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. మహిళల కేరింతలు, బతుకమ్మ పాటలతో కుంట్లూర్ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. మల్‌రెడ్డి యువశక్తి కన్వీనర్ మల్‌రెడ్డి స్నేహ-అభిషేక్‌రెడ్డి సైతం మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

బతుకమ్మలను అందంగా అలంకరించిన మహిళలకు నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతిగా ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, ద్వితీయ బహుమతిగా ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున, తృతీయ బహుమతిగా ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి, మహిళల ఆత్మగౌరవానికి, రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూలతో పండుగ జరుపుకోవడం తెలంగాణ ప్రత్యేకత అని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మల్‌రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల ఉత్సాహం, పూల అందాలు, సంప్రదాయ ఆటపాటల నడుమ ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్, బాటసింగారం బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జోర్క గీతా శ్రీరాములు, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, సుజాత, వడ్డేపల్లి విద్యావతి తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ నిర్మూలనకు యువత సహకరించాలి

- *అబ్దుల్లాపూర్‌మెట్‌లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం*



దశ, అబ్దుల్లాపూర్‌మెట్ : మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ రాజు పిలుపునిచ్చారు. మండల ముస్లిం మైనారిటీ కమిటీ సమన్వయంతో ఆదివారం మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వ్యసనానికి గురైన వారిలో కనిపించే లక్షణాలు, హెచ్చరిక సంకేతాలపై యువతకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారికి కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం అందించడం ద్వారా సాధారణ జీవనంలోకి తీసుకురావచ్చని వివరించారు. డ్రగ్స్ వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు యువతతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పోలీసులు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేసి, చట్టపరమైన చర్యలకు సహకరించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు, యువత పోలీసులతో కలిసి పనిచేయాలని సీఐ రాజు విజ్ఞప్తి చేశారు.

వైభవంగా శ్రీ మైసమ్మ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు!

దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

దశ, హైదరాబాద్: జైస్వాల్ గార్డెన్స్‌లోని శ్రీశ్రీశ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజల ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్ ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. చీఫ్ సలహాదారులు జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారితో పాటు కమిటీ సభ్యులు పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అలాగే కాలనీవాసులు లక్ష్మయ్య గౌడ్, ఎ. సత్యనారాయణ, ఎన్. స్వామి గౌడ్, అంజయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కె. సత్యనారాయణ, రాజమల్లు, విజయ్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, రాకేష్, నరేష్, రాంచందర్ రావు, సంతోష్ గుప్తా తదితర భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు గుర్తింపు

- *లండన్‌లో జరిగే బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం అందింది: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు*



దశ ఓయూ: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్‌రావు అన్నారు. లాలాపేట్ గ్రౌండ్‌లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లండన్‌లో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు తనను ఆహ్వానించారని తెలిపారు. దీన్నిబట్టి బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఎంతో శుభప్రదమన్నారు. అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

చిప్పలపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



దశ, నార్కట్‌పల్లి: నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

శ్రీ లక్ష్మీ గణపతి కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



దశ, పెద్దఅంబర్‌పేట్: తట్టి అన్నారం శ్రీ లక్ష్మీ గణపతి కాలనీలో కాలనీ ప్రెసిడెంట్ వరకాంతం నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీ మహిళలు, ఆడపడుచులు పెద్దఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా సంబురాలు జరుపుకున్నారు. మహిళల సందడి, బతుకమ్మల రంగుల అందాలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కాలనీవాసులంతా ఐకమత్యంతో జరుపుకోవడం విశేషంగా నిలిచింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలనే సందేశంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

ప్రైవేట్ ఎస్టీపీల నమోదుకు అక్టోబర్ 25 డెడ్‌లైన్!

- *600 ప్లాంట్లకుగాను 61 మాత్రమే రిజిస్ట్రేషన్..*
- *మిగిలిన యాజమాన్యాలకు జలమండలి హెచ్చరిక.*



దశ, పెద్ద అంబర్ పేట: ప్రైవేట్ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్టీపీలు) నమోదుకు అక్టోబర్ 25వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు నాగోల్ సర్కిల్-11, మెడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఏ. సంపత్ కుమార్ తెలిపారు. జలమండలి పరిధిలో సుమారు 600 ప్రైవేట్ ఎస్టీపీలు ఉండగా, ఇప్పటివరకు కేవలం 61 మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని వెల్లడించారు. మిగిలిన యాజమాన్యాలు గడువులోగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పరిశ్రమల్లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఎస్టీపీల వివరాలను నమోదు చేయాలని అధికారులు సూచించారు. ప్లాంట్ల సామర్థ్యం, రోజువారీ శుద్ధి చేస్తున్న మురుగునీటి పరిమాణం, శుద్ధి చేసిన నీటి వినియోగం, మిగులు నీటి లభ్యత వివరాలను సేకరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వేసవిలో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మాణ రంగం, పరిశ్రమలు, ఉద్యానవనాల నిర్వహణ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రైవేట్ ఎస్టీపీల్లో మిగులుగా ఉన్న శుద్ధి చేసిన నీటిని సమర్థంగా వినియోగించుకోవడంపై జలమండలి దృష్టి సారించిందన్నారు. ఎస్టీపీ యాజమాన్యాలు జలమండలి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ప్రత్యేక ఆన్‌లైన్ లింక్ ద్వారా సంస్థ పేరు, చిరునామా, సంప్రదింపు వివరాలు, ప్లాంట్ సామర్థ్యం, నీటి శుద్ధి, వినియోగానికి సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవాలని సంపత్ కుమార్ కోరారు. అక్టోబర్ 25తో గడువు ముగియనున్నందున చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



సద్దుల బతుకమ్మ వేడుకల్లో నకిరేకల్ వాసులు

దశ, నకిరేకల్: నకిరేకల్‌కు చెందిన గ్రామస్తులు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సంప్రదాయ పాటలు, ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి.



నల్గొండలో సదుల బతుకమ్మ వేడుకలు

దశ, నల్గొండ: నల్గొండలో ఆదివారం నిర్వహించిన సదుల బతుకమ్మ వేడుకల్లో ఓ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు సందడిగా సాగాయి.



కుంట్లూరులో

దశ, పెద్దఅంబర్‌పేట్: పెద్దఅంబర్‌పేట్ పరిధిలోని కుంట్లూరులో ఆదివారం సదుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళలు, కుటుంబ సభ్యుల ఉత్సాహంతో పండుగ వాతావరణం నెలకొంది.


ఘనంగా సదుల బతుకమ్మ వేడుకలు





సద్దుల బతుకమ్మ వేడుకల్లో లక్ష్మారెడ్డిపాలెం వాసుల సందడి

దశ, పెద్దఅంబర్‌పేట్: పెద్దఅంబర్‌పేట్ పరిధిలోని లక్ష్మారెడ్డిపాలెం వాసులు సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.







శిల్పి కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.. విజేతలకు నగదు బహుమతులు

దశ, పెద్దఅంబర్‌పేట్: పెద్దఅంబర్‌పేట్ పరిధిలోని శిల్పి కాలనీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కాలనీ మహిళలు పెద్దఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.

మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బతుకమ్మల్లో *ప్రథమ బహుమతిని సువర్ణ, ద్వితీయ బహుమతిని బండ కల్పనా రెడ్డి* సాధించారు. విజేతలకు కాలనీ అధ్యక్షుడు బొమ్మిడిక అల్వాల్‌రెడ్డి నగదు బహుమతులను అందజేసి అభినందించారు.


బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపడంతోపాటు కాలనీవాసుల మధ్య ఐక్యతను చాటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు. మహిళల ఆటపాటలు, పూల బతుకమ్మల అందాల నడుమ వేడుకలు ఆనందోత్సాహంగా సాగాయి.





నల్గొండలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

దశ, నల్గొండ: నల్గొండ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో న్యాయవాది రవికుమార్ కుటుంబ సభ్యులు

దశ, కార్మాంఘాట్: దుర్గారావు ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో ప్రముఖ న్యాయవాది రవికుమార్ కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

నల్గొండలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

దశ, నల్గొండ: నల్గొండ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఆటపాటలు, సంప్రదాయ పాటలతో సందడిగా సాగాయి.

తట్టి అన్నారం కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

దశ, పెద్దఅంబర్‌పేట్: పెద్దఅంబర్‌పేట్ పరిధిలోని తట్టి అన్నారం కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.



కుంట్లూరులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

దశ, పెద్దఅంబర్‌పేట్: పెద్దఅంబర్‌పేట్ పరిధిలోని కుంట్లూరులో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.





సీలర్ మియా గూడెంలో సదుల బతుకమ్మ వేడుకలు

దశ, తిప్పర్తి: నల్గొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలోని శిలార్మియా గూడెంలో నిర్వహించిన సదుల బతుకమ్మ వేడుకల్లో పలువురు పాల్గొన్నారు. సంప్రదాయ పాటలు, ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి.



నకిరేకల్‌లో సదుల బతుకమ్మ వేడుకలు

దశ, నకిరేకల్: నల్గొండ జిల్లా నకిరేకల్‌లో నిర్వహించిన సదుల బతుకమ్మ వేడుకల్లో పలువురు పాల్గొని పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఆటపాటలు, సంప్రదాయ పాటలతో సందడిగా సాగాయి.



హయత్‌నగర్‌లో సదుల బతుకమ్మ వేడుకల్లో సన్‌రేస్ ఆసుపత్రి యాజమాన్యం

దశ, హయత్‌నగర్: హయత్‌నగర్ పరిధిలో ఆదివారం నిర్వహించిన సదుల బతుకమ్మ వేడుకల్లో సన్‌రేస్ ఆసుపత్రి యాజమాన్యం పాల్గొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పండుగ సంబరాలను ఆస్వాదించారు.



ఉప్పల్‌లో సదుల బతుకమ్మ వేడుకల్లో...

దశ, ఉప్పల్: ఉప్పల్ పరిధిలో ఆదివారం నిర్వహించిన సదుల బతుకమ్మ వేడుకల్లో ఉపేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మను పేర్చి, పూజలు నిర్వహిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.